:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... ::  (17.02.2021)

01. పల్లవి : ఎదుట నున్నాడు వీడె ఈ బాలుడు ।
మది తెలియమమ్మ ఏమరులోకాని ॥ ॥ ఎదుట ॥

02. చరణం : పరమ పురుషుడట పసులగాచెనట ।
సరవులెంచిన విన సంగతాయిది ।
హరియె తానట ముద్దులందరికి జేసెనట ।
ఇరవాయనమ్మ సుద్దులేటివో గాని ॥ ॥ ఎదుట ॥

03. చరణం : వేదాల కొడయడట వెన్నలు దొంగిలెనట ।
నాదించి విన్నవారికి నమ్మికా యిది ।
ఆదిమూల మీతడట ఆడికెల చాతలట ।
కాదమ్మ ఈ సుద్దులెట్టికతలో కాని ॥ ॥ ఎదుట ॥

04. చరణం : అల బ్రహ్మ తండ్రియట యశోదకు బిడ్డడట ।
కొలదొకరికి చెప్పకూడునా యిది ।
తెలిపి శ్రీ వేంకటాద్రి దేవుడై నిలిచెనట ।
కలదమ్మ తనకెంతో కరుణో కాని ॥ ॥ ఎదుట ॥

\- - -